# ఆంధ్రజ్యోతి

## విశాఖ సిటీ

16 పేజీలు



సోమవారం | 14-2-2011




బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి

# అందుబాటు ధరల్లో 'రెయిన్ ఫారెస్ట్'

## సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి

విశాఖపట్నం (ఆన్‌లైన్): ఓంకాన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మధురవాడలో టొయోటో షోరూమ్‌కు ఎదురుగా ప్లాన్ చేసిన 'రెయిన్ ఫారెస్ట్' గేటెడ్ కమ్యూనిటీ రెసిడెన్షియల్ ఏరియాలో అందరికీ అందుబాటు ధరల్లో గృహాలు నిర్మిస్తామని ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. ఆదివారం సాయంత్రం దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షుడు చిరంజీవి చేతులమీదుగా ఒక ప్రైవేటు హోటల్‌లో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారిని ఆనుకుని నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టు తమదేనన్నారు. సుమారు రూ.230 కోట్ల వ్యయంతో తొలి దశలో 400 ఫ్లాట్లు నిర్మిస్తామన్నారు. ఇందులో 1200 చదరపు అడుగులు మొదలుకొని 2,530 చ.అ. అన్ని రకాల ఫ్లాట్లు వుంటాయనాన్నారు.

మల్టీప్లెక్సులు, మాల్స్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలు ఎవరు తమ అవసరాల కోసం నగరంలోకి రాకుండా అన్నీ సమకూరుస్తామని చెప్పారు. ఇలాంటి ప్రాజెక్టులే రాబోయే రెండు మూడేళ్లలో మరో నాలుగు ప్లాన్ చేస్తున్నామన్నారు. కాగా చిరంజీవితో పాటు మరో పది మంది ఫ్లాట్లను బుక్ చేసినట్టు నిర్వాహకులు ప్రకటించారు.

ఈ సమావేశానికి హాజరైన చిరంజీవి, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, ద్రోణంరాజు శ్రీనివాస్, సైనాల విజయకుమార్, అవంతి శ్రీనివాసరావు, పంచకర్ల రమేశ్‌బాబు, మాజీ మంత్రి సుబ్బారాయుడు తదితరులు ప్రాజెక్టు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



స్విచ్ ఆన్ చేసి సంస్థ లోగోను ఆవిష్కరిస్తున్న చిరంజీవి

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మళ్ల విజయప్రసాద్, చింతలపూడి వెంకట్రామయ్య, మేయరు పులుసు జనార్దనరావు, డిప్యూటీ మేయర్ దొరబాబు, మాజీ ఎంపీ తలారి మనోహర్, మాజీ మంత్రి మోహన్‌రావు, మాజీ ఐఏఎస్ అధికారి ఉమా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.